# జేఎన్‌టీయూలో 'ఇంటెలిజెంట్ సర్వీస్ రోబోట్స్'పై

# అధ్యాపకులకు శిక్షణ




కార్యక్రమంలో పాల్గొన్న జేఎన్‌టీయూ రెక్టార్ దామోదరం తదితరులు

హైదరాబాద్ సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : యూజీసీ-మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ (యూజీసీ-ఎంఎంటీటీసీ) ఆధ్వర్యంలో సోమవారం జేఎన్‌టీయూలో "ఇంటెలిజెంట్ సర్వీస్ రోబోట్స్"పై అధ్యాపకుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూ రెక్టార్ దామోదరం ప్రారంభించారు. ఈ సందర్భంగా రెక్టార్ దామోదరం మాట్లాడుతూ కంప్యూటర్ ప్రపంచంలో రోబోటిక్స్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లోని ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఎంఎంటీటీసీ డైరెక్టర్ సుషమ మాట్లాడుతూ వారం రోజులపాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 152 మంది ఆచార్యులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ప్రసన్నలక్ష్మి వ్యవహరించారు.